



19వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు 9


# మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రెండేళ్ళ పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో,ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ళ ముందే నిలబెట్టామని,ప్రజల నమ్మకాన్ని,విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ,మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునఃశ్చరణ తరగతులకు రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉందని, ఒక్కో మెట్టు ఏక్కుతూ ఆ సంక్షోభంనుంచి బయటపడి,అభివృద్ధి-సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ఆనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ పేదవాడికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయం,విద్య,వైద్యం,గృహ నిర్మాణం,సన్న బియ్యం పంపిణీ,రేషన్ కార్డులు,ఉపాధికల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా

మిగతా 2లో

# వేసవి కార్యాచరణ-2026పై ఎండీ సమీక్ష

- డిమాండ్‌ను బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు
- బకాయిలు వసూలు చేయాలి, రెవెన్యూ పెంచాలి
- 15 వేల ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రణాళిక
- సమీక్ష సమావేశంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ పరిధిలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రచించుకోవాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో కలిసి వేసవి కార్యాచరణ ప్రణాళిక, తాగునీటి సరఫరా, రెవెన్యూ, ఇంకుడు గుంతలు ఎంసీసీ, సింగిల్ విండో, ఏఎంఎస్, స్టోర్స్ మాడ్యూల్ తదితర అంశాలపైన సీజీఎంలు, జీఎం, డీజీఎం, మేనేజర్లలతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఎండీ మాట్లాడుతూ.. రాబోయే వేసవికి తాగునీరు సరఫరా చేసేందుకు క్షేత్ర స్థాయిలో మైక్రో లెవల్ ప్లాన్స్ రూపొందించుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలకు కేటాయించే నీటి సరఫరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ప్రాంతంలోనైనా సప్లైలో తక్కువ నీరుంటే.. సర్దుబాటు చేసే లాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా చేసేటప్పుడు సమయ పాలన పాటించాలన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని డిమాండును అంచనా వేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. నగరంలో ఇప్పటికే 1150 ట్యాంకర్లు, 90 ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు, 150 ఫిల్లింగ్ పాయింట్స్ ఉండగా.. డిమాండ్ ని బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్ కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రతి జీఎం.. సక్రమ నీటి సరఫరాకు ట్రాన్స్ మిషన్ అధికారుల సమన్వయంతో ఇన్ ఫ్లో ను పర్యవేక్షించాలని తెలిపారు.ప్రజలు జలమండలి సరఫరా చేసే నీటిని త్రాగటానికి కాకుండా ప్రాంగణాలు, వాహనాలు కడగడానికి.. ఇతర అవసరాలకు నీటిని వృధా చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని.. అలాగే తాగునీటి సరఫరా సమయాల్లో కొంత మంది మోటార్లతో నీటిని తోడుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కు ఆదేశించారు.అలాగే రెవెన్యూ పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందులో భాగంగా ఇప్పటీవరకు బకాయిఉన్న వాణిజ్య కనెక్షన్లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రతినెల బోర్డుకు మరింత ఆదాయం సమకూరనుందని ఎండీ తెలిపారు. ప్రతి వెయ్యి రూపాయిలు ఆపైన నీటిని వినియోగించే వినియోగదారులను గుర్తించి వంద శాతం బిల్లును అందించి, వంద శాతం బిల్లు వసూలు చేయాలనీ అన్నారు. ప్రతినెల సరాసరి రెవెన్యూతో పాటు అదనంగా ప్రతి మేనేజర్ వారి సెక్షన్ పరిధిలో టాప్ 50 వినియోగదారుల బకాయిల బిల్లుల వసూలును లక్ష్యంగా నిర్దేశించారు. రెవెన్యూ వసూలులో ఉదాసీనంగా వ్యవహరిస్తే

మిగతా 2లో

## ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణంలో

# అగ్ని ప్రమాదం





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఇంట్లో ఉపయోగించే ప్లాస్టిక్ సామాగ్రిని ఉప యోగించే దుకాణంలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగి లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. చిక్కడపల్లికి చెందిన దినేష్ అనే వ్యక్తి మోండా ఇస్లామియా స్కూల్ ఎదురుగా శ్రీరామ ఎంటర్ప్రైజస్ పేరుతో హౌస్ కీపింగ్ సామాగ్రిని హోల్సేల్గా విక్రయిస్తుంటాడు. అమావాస్య ఉండటంతో సాయంత్రం 5 గంటలకు యజమాని కుమారుడు అభినవ్ షాపు బంద్ చేసి వెళ్లిపోయాడు సాయంత్రం 6.30 గంటలకు షాపు నుంచి దట్టమైన పొగలు వచ్చాయి. వెంటనే స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి, మార్కెట్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడికి చేరుకుని మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పివేశారు. సకాలంలో ఫైర్ సిబ్బంది రావడంతో చుట్టు పక్కల దుకాణాలకు మంటలు అంటుకోకుండా ఆర్పివేశారు.

## చీకటి ఒప్పందంతోనే రిజర్వేషన్లపై

# పార్లమెంటులో చర్చించలేదు

- 21 రోజుల శీతాకాల సమావేశాల్లో బీసీల ప్రస్థావనలేదు
- రేవంత్ రెడ్డి నాలుగు రోజులు ఢిల్లీలో ఉన్న వ్యర్థం
- సీఎం అఖిలపక్షంతో రాష్ట్రపతిని కలవాలి
- రాజకీయ చైతన్యంతోనే 51% బీసీలు సర్పంచులు అయ్యారు
- త్వరలోనే తెలంగాణలో బీసీల రథయాత్ర చేపడుతాం
- ముఖ్యమంత్రి నివాసం, రాష్ట్రపతి భవన్‌ను ముట్టడిస్తాం
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా మడత వెంకట్ నియామకం
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు 21 రోజులు జరిగిన 21 నిమిషాలు కూడా బీసీల 42 శాతం రిజర్వేషన్లపై చర్చించకపోవడం , అన్ని పార్టీల మధ్య జరిగిన చీకటి ఒప్పందంగా తాము భావిస్తున్నామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు రోజులు ఢిల్లీలో ఉన్న

మిగతా 2లో

# బాపూనగర్‌లో డిసెంబర్ 21న ఉచిత వైద్య శిబిరం

## -లయన్స్ క్లబ్ బంజారా సభ్యుడు దేవులపల్లి రవికిరణ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజనులోని బాపూనగర్ బస్తీలో డిసెంబర్ 21న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు.అందులో బాగంగా రక్తదాన శిబిరం జరపనున్నారు.కార్యక్రమానికి సంబంధించిన వివరాలను లయన్స్ క్లబ్ అభయ బంజారా సభ్యుడు దేవులపల్లి రవికిరణ్ శుక్రవారం వెల్లడించారు.క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఏ ఆధ్వర్యంలో శిబిరం జరుగుతుందన్నారు.ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం జరుగుతుందన్నారు.బాపూనగర్ వేదికగా జరిగే శిబిరాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ ముఖ్య ఆహ్వానితులుగా హాజరై ప్రారంభిస్తారన్నారు.ఇందులో భాగంగా జనరల్ ఫిజీషియన్,అర్థోపెడిక్, గైనకాలజిస్ట్,పీడియాట్రిక్,డెంటల్,కంటి పరీక్షలు చేస్తారన్నారు.అంతేకాకుండా అవసరమైన వారికి తగిన మందులను అందిస్తారన్నారు.యువతతో పాటు ఆరోగ్యవంతులు రక్తదాన శిబిరానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. బాపూనగర్ వాసులతో పాటు పరిసర ప్రాంతాలవారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రక్తనాళ సమస్యలతో బాధపడుతున్నారు : కోట నీలిమ

అమీర్ పేట,మేజర్ న్యూస్:ఇటీవలి కాలంలో వయోధికులే కాకుండా మధ్య వయస్కులు కూడా రక్తనాళ అనుబంధ సమస్యలతో బాధపడుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.దేవాలయ పాలక మండలి సభ్యుడు డాక్టర్ హరి చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ప్రారంభించారు.అంతకు ముందు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయం అన్నారు.మందులను కూడా పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.దేవాలయానికి వస్తే మానసిక సంతోషం కలుగుతుందన్నారు.ఉచిత వైద్య శిబిరం ద్వారా భౌతిక ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభించే వీలు ఏర్పడుతుందన్నారు.దేవాలయ ఆవరణలో శిబిరం నిర్వహణ అమ్మవారి అనుగ్రహంగా భావిస్తున్నామని తెలిపారు.పేద,మధ్య తరగతి వారికి మెగా ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడిందన్నారు.రక్తనాళాల సమస్యల గురించి మాట్లాడుతూ వయోధికులు,మధ్య వయస్కులు రక్తనాళాల సమస్యలతో బాధపడుతున్నారన్నారు.చాలా మంది ఎక్కువ సేపు నిలబడే పరిస్థితి లేకుండా



పోతోందన్నారు.మెగా ఉచిత వైద్య శిబిరంలో సంబంధిత సమస్యలకు కూడా పరీక్షలు చేసి బాధితులకు ఆరోగ్య సూచనలు చేయడం ఆహ్వానించదగిన విషయంగా పేర్కొన్నారు.నిర్వాహకులు మాట్లాడుతూ జనరల్, గైనిక్,చర్మ,కంటి,దంత,రక్త నాళాలకు సంబంధించిన వైద్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలు సైతం నిర్వహించామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి,సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ డెడ్‌తో వ్యక్తి మృతి.. మృతుడి అవయవాలు దానం చేసిన కుటుంబ సభ్యులు

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగింది.పోలీసులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గంగారాం, చందానగర్‌కు చెందిన పీతల ఎల్లాజీరావు (65) ఈ నెల 17 న ఉదయం సుమారు 08:30 గంటలకు ఎల్లాజీరావు తన నివాసంలో అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోయాడు. ఆయన కుమారుడు వెంటనే నీరు తాగించి లేపగా కొంతసేపటి తర్వాత సాధారణ స్థితికి వచ్చాడు.అనంతరం అదే రోజు 11:30 గంటల ప్రాంతంలో నడక కోసం బయటకు వెళ్లాడు. సుమారు 12:00 గంటలకు మృతుడి మొబైల్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు



సమాచారం అందింది. ఎల్లాజీ రావు జేపీ సినిమా రోడ్, చందానగర్ వద్ద పడిపోవడంతో తల వెనుక భాగంలో గాయాలు అయ్యి, చెవి నుంచి రక్తస్రావం జరుగుతూ స్పృహ కోల్పోయినట్లు తెలిపారు.వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడిని ప్రణామ్ హాస్పిటల్, మదీనగూడ కు తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం అపోలో హాస్పిటల్, జూబ్లీహిల్స్ కు తరలించాలని సూచించారు, అక్కడికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఈ నెల 18 న గురువారం రాత్రి 7 గంటల 45 నిమిషాలకు బ్రెయిన్ డెడ్ కారణంగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా కుటుంబ సభ్యుల అనుమతితో మృతుడి అవయవాలను దానం చేశారు.


## శ్రీ గాయత్రినగర్ కాలనీ రేహబోతు ప్రార్ధన మందిరంలో ఘనంగా గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ రేహబోతు ప్రార్దన మందిరము పాస్టర్ మరియమ్మ ఏసుదాసు ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, సంఘ సభ్యులు ప్రత్యేక ప్రార్దనల్లో పాల్గొని సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, సంయుక్త కార్యదర్శి గంగాధర్, శ్రీకాంత్‌నాయక్, నాగేందర్, నవీన్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, స్వామి నాయక్, శ్రీను నాయక్ , నాగరాజు, రఘు, సక్రునాయక్, కాలనీ వాసులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ధృఢత్వం

### అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరిలో మానసిక, శారీరక ధృఢత్వం నెలకొంటుందని అందుకోసం మనకున్న కొంత సమయాన్ని దైవ సన్నిదిలో గడపాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు, కృపాకటాక్షాలతో శాంతి సమాజం ఏర్పాటు కావాలని ఆయన వేడుకున్నారు. కమలానగర్ సెంట్రల్ బ్యాంక్ లైన్‌లో ప్రదీప్‌నాని గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తుల భజనలు, పాటలతో ఆ ప్రాంతం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం

## కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం వృధా చేసుకోవద్దు

## బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్:సాధ్యమైన కేసుల్లో రాజీయే రాజమార్గం అని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్ రెడ్డి అన్నారు. కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోవద్దని కక్షిదారులకు సూచించారు.ఈ విషయమై ఆయన శుక్రవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ జరగనుందని తెలిపారు. ఇరువైపులా సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునేందుకు అక్కడ అవకాశం ఉందన్నారు.అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులను కోరారు.ఈ విషయమై సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏసీపీ సూచనలను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం,కుటుంబ సంబంధిత వివాదాలు,డ్రంకెన్ డ్రైవ్,మోటారు వాహన చట్టాల ఉల్లంఘనలు,చెక్ బౌన్స్ కేసులు,బ్యాంకు రికవరీ క్లైలు,విద్యుత్ చౌర్యం తదితర కేసులు లోక్ అదాలత్ పరిధిలోకి వస్తాయని వివరించారు.న్యాయ శాఖ అందిస్తున్న అవకాశాన్ని సంబంధిత కేసులు ఉన్నవారు లోక్ అదాలత్ వేదికగా పరిష్కరించుకోవాలని మరోసారి సూచించారు.

## నూతన ట్రాఫిక్ సిఐని సన్మానించిన బిజెపి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తిమ్మప్పను బిజెపి రాష్ట్ర నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు సీఐగా బాధ్యతలు చేపట్టిన తిమ్మప్పకు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను సిఐ దృష్టికి తీసుకువచ్చారు. నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతమవుతున్న ప్రయాణికుల, పాదాచారుల బాధలను సీఐ కి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కూకట్ పల్లి డివిజన్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు , శంకర్ రెడ్డి, రమణారెడ్డి, దుర్గారావు, ప్రశాంత్ రావు , ఫణీంద్ర, శేఖర్ రావు , క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్టీ కాలనీ సనత్ నగర్‌లోనే కొనసాగించాలి



సనత్ నగర్,మేజర్ న్యూస్:జిహెచ్ఎంసీ డి లిమిటేషన్ లో భాగంగా ఎస్ఆర్టీ కాలనీని సనత్ నగర్ డివిజనులోనే కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ నారాయణ రాజు అన్నారు.జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం వెళ్లిన ఆయన ఈ మేరకు వినతి పత్రాన్ని అధికారులకు సమర్పించారు.పాత బల్కంపేట డివిజన్ ను కూడా యధావిధిగా కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.అనంతరం నారాయణ రాజు మాట్లాడుతూ ప్రస్తుత 203 డివిజన్ ను బికెగూడగా పేరు మారుస్తూ పునర్విభజన చేస్తున్న విషయాన్ని తాము పరిశీలించామన్నారు.దాని నివాసితులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.కాబట్టి ఎస్ఆర్టీ కాలనీని సనత్ నగర్ డివిజనులోనే కొనసాగించాలన్నారు.అదే సమయంలో పాత బల్కంపేట డివిజన్ ను తిరిగి ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసీ అధికారులను కోరినట్లు తెలిపారు.తద్వారా ఆయా డివిజన్ల ప్రాముఖ్యం ఎప్పటిలాగే కొనసాగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ నారాయణ రాజు వెంట రాజేందర్,గాంధీ,ఆదిత్య గౌడ్,అనిల్,నిఖిల్ తదితరులున్నారు.

# పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన మోతే శ్రీలత శోభన్ రెడ్డి

## చేనేతను మరింత చేయూతనివ్వాలి :డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్ లో ఏర్పాటైన లిడి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ను జ.హెచ్.యం.సి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మోతే శ్రీలత శోభన్ రెడ్డి కోరారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత అమ్మ చల్లని ఒడివంటిదని, చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు ధరించాలన్నారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో సాంప్రదాయ వస్త్రాలు, చేతితో తయారు చేసిన ప్రత్యేక వస్త్రోత్పుల కలెక్షన్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, బనారసి, పైథాని, కాశ్మీరీ, మహేశ్వరి, కాంచీపురం, గద్వాల్, లక్నోవి, అజ్రాక్ చీరలు, సూట్లు మరియు కుర్తీలు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, బెడ్ షీట్‌లు వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని ఆయన తెలిపారు

# మయూరి నగర్ సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలను స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి చిన్న సమస్యలను పరిష్కరించామని తెలిపారు. మయూరి నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పన కే ప్రాధాన్యత ఇస్తూ, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో అభివృద్ధి పనులను విడతల వారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలి

- రవీంద్రభారతిలో ఘనంగా నిర్మల స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు

రవీంద్ర భారతి, 19 : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని డైరెక్టర్ సిఎ స్వర్ణలత కృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ రాజీవ్ కుమార్ మాథుర్, మధు మాథుర్ అన్నారు. ఖైరతబాలోని హిల్ కాలనీలో నిర్మల హైస్కూల్ 33వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా "ది ఒడిస్సీ" అనే థీమ్ పేరిట రవీంద్ర భారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ సిఎ స్వర్ణలత కృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ రాజీవ్ కుమార్ మాథుర్, మధు మాథుర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ.. ఆయారంగులలో ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ముందుగా 'ప్రణవలయ' అనే స్వాగత నృత్యంతో ప్రారంభమైన సంస్కృతిక కార్యక్రమాలలో కథా నటనను యువ నటులు తమకు



ఇష్టమైన కథలను పోషించి ప్రాణం పోసి వారి హావభావాలతో ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నారు.

# స్టాన్లీలో అట్టహాసంగా జరిగిన 10 వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఐ ఇ ఇ ఇ కమిటీ , హానోయో యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నం ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ( రీసెర్చ్ ఇన్ ఇంటిలిజెంట్ కంప్యూటింగ్ ఇంజనీరింగ్ రైస్-2025 ) శుక్రవారం ఉదయం 10 గంటలకు అట్టహాసంగా ప్రారంభించారు .ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ వి బాలకిస్టా రెడ్డి( చైర్మన్, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్), ప్రొఫెసర్ గుయేన్(డిప్యూటీ హెడ్ , డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , హానోయ్ యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నాం), ప్రొఫెసర్ అతుల్ నేగి ( డీన్ , స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్), ప్రొఫెసర్ ఏ కృష్ణయ్య (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ) తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా కాన్ఫరెన్స్ నిర్వాహకులు డా. శివాని యాదవ్ కాన్ఫరెన్స్ పరిచయ ఉపన్యాసాన్ని ఇచ్చారు.కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ జి శ్రీలత ప్రారంభోపన్యాసాన్ని ఇచ్చారు.ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ వి బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో ప్రయోగాత్మకమైన విద్య అవసరమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కూడా 2047 ను టార్గెట్ గా పెట్టుకొని రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో అన్ని రకాల అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. ప్రొఫెసర్ ఏ క్రిష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశంలోని ఉన్నత విద్యను ఎంతగానో మెరుగుపరుస్తోందని చెప్పారు. నైపుణ్యం కలిగిన యువత నేడు దేశానికి అవసరమని గుర్తు చేశారు. ప్రొఫెసర్ అతుల్ నేగి మాట్లాడుతూ కృత్రిమ మేధను సమాజానికి ఉపయోగపడే విధంగా మాత్రమే వినియోగించాలని దుర్వినియోగం చేయకూడదని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్తగా ఆలోచించాలని సూచించారు. ఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కు విశిష్ట అతిథిగా హాజరైన ప్రొఫెసర్ గోయన్ థీ గ మాట్లాడుతూ నేడు సమాజం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించాల్సిన ఆవశ్యకత నేటి విద్యార్థులు మరియు రీసర్చ్ స్కాలర్లకు ఉందని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్ కు సెక్రటరీ , కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి పాట్రన్స్ గా వ్యవహరించారు. కో ప్యాట్రన్స్ గా కళాశాల ప్రిన్సిపల్ డా. బి ఎల్ రాజు, డా. ఏ వినయ బాబు(డీన్ అకాడమిక్స్) , డా. సత్యప్రసాద్ లంక(డీన్ ఇన్నోవేషన్ అండ్ ప్లానింగ్), కాన్ఫరెన్స్ యొక్క జనరల్ చైర్ గా డా. శివాని యాదవ్, కన్వీనర్స్ గా డా .జి శ్రీలత , డా. జి. కార్తీక్ డా. పి నారాయణ వ్యవహరించనున్నారు. వివిధ విశ్వవిద్యాలయాలు, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్స్ నుంచి డెలిగేట్స్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హయత్ భక్షి బేగం మసీద్ హయత్ నగర్ డివిజన్‌లోనే ఉంచాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ల విభజన, విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా హయత్ నగర్ డివిజన్‌లోని హయత్ భక్షి బేగం మసీద్‌ను హైకోర్టు కాలనీ డివిజన్‌లో కలుపుతూ ప్రభుత్వం ప్రకటన చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి స్థానిక ముస్లిం, మైనార్టీలతో కలిసి శుక్రవారం మసీద్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హయత్ నగర్ డివిజన్‌ను నాలుగు ముక్కలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హయత్ నగర్ ప్రాంతంలో చరిత్రకు ఆనవాళ్ళుగా నిలిచిన హయత్ భక్షి బేగం మసీద్‌ను ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా హైకోర్టు కాలనీ డివిజన్‌లో కలపడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే స్థానిక ముస్లిం, మైనార్టీలు, బీఆర్ ఎస్ నాయకులు వేర్వేరుగా జీహెచ్ ఎంసీ అధికారులకు వినతిపత్రాలను కూడా అందజేసినట్లు గుర్తుకు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హయత్ భక్షి బేగం మసీద్‌ను హయత్ నగర్ డివిజన్‌లోనే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, నాయకులు గుడాల మల్లేశ్, భాస్కర్, గొరిగె ప్రదీప్ కుర్మ, బోడ భిక్షపతి, శ్రావణ్, గుత్త లక్ష్మారెడ్డి, స్కైలాబ్, బలరాం, హయత్ నగర్ మైనార్టీ అధ్యక్షుడు ఎండీ రఫీక్, మైనార్టీ ముఖ్య నాయకులు సలీం బేగ్ మీర్జా, అమీర్, మహ్మద్ జాంగీర్, సయ్యద్, ఎండీ సయ్యద్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అన్నదాన కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవా సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు శుక్రవారం వనస్థలిపురంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి ముఖ్య అతిథగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమాలు హర్షణీయమంటు ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్‌అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు సిద్దార్థ్ పొల్కం, ఆనంద్‌కోక్డా, నాగనాథ్ సురేష్, దినేష్ మురళి, మనీష్, విజయ్‌గోపాల్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని శ్రీ కృష్ణ హిల్స్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటక్ కొప్పుల నర్సింహారెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులు, అవసరం ఉన్న చోట నిర్మించాల్సిన సీసీ రోడ్ల వీధులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ లైన్ పనుల్లో మధ్యలో షీట్ రాక్ రావడంతో లెవెల్స్ కుదరక పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయని తెలిపారు. ఈ విషయంపై వెంటనే సంబంధిత జలమండలి ఏఈ గారికి ఫోన్ చేసి, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు మళ్లీ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సరైన లెవెల్స్ పాటిస్తూ డ్రైనేజీ లైన్లో నిర్మించాలని తొందర్లోనే పనులన్నీ పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు ఎస్.నర్సింహ్మా యాదవ్, ఆర్.వెంకటేశ్వర్లు, క్రాంతి నాయక్, బసవ రెడ్డి, యాదగిరి, రామ్ రెడ్డి, బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### హెచ్ఆర్‌సీఎస్ ఇండియా ఆధ్వర్యంలో

# ఇల్లు కొనడం కలా ..లేక జూదమా? నేడు ఉచిత ఆన్‌లైన్ వెబినార్ నిర్వహణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 21 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న రెరా సర్టిఫైడ్ సంస్థ హెచ్ఆర్‌సీఎస్ ఇండియా ఆధ్వర్యంలో ఇల్లు కొనడం కలా లేదా జూదమా? అనే అంశంపై ఉచిత ఆన్‌లైన్ వెబినార్ నేడు శనివారం సాయంత్రం 7:00 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావచ్చని వెల్లడించింది. హైడ్రా అక్రమ కట్టడాల కూల్చివేతల తర్వాత పెరిగిన భయం కొనుగోలుదారుల్లో గందరగోళం నేపథ్యంలో ఇటీవల హైడ్రా చేపట్టిన కూల్చివేతలు రియల్ ఎస్టేట్ రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. ఇల్లు, ఫ్లాట్ లేదా భూమి ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) లేదా సరస్సు బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా అనే విషయంలో అనేక మంది పౌరులకు స్పష్టత లేదు. దాంతో ఏ ఆస్తిని కొనాలి, ఏది నివారించాలి అనే విషయంలో కొనుగోలుదారులు అయోమయంలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు , హైడ్రా అధికారులు, రియల్ ఎస్టేట్ నిపుణులు స్పష్టత కోసం తాజాగా ప్రభుత్వ శాఖల వద్దకు తిరుగుతున్నారు. ఈ అవగాహన లోటును పూడ్చేందుకు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్ మరియు బెంగళూరు నగరాలపై దృష్టి సారిస్తూ, పారదర్శకమైన, నమ్మకమైన, పూర్తిగా ఉచిత సమాచారాన్ని అందించడమే ఈ వెబినార్ లక్ష్యమని హెచ్ఆర్‌సీఎస్ ఇండియా వ్యవస్థాపకుడు సీఈఓ హర్షవర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ వెబినార్‌లో నిపుణులు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లు, బ్యాంక్ లోన్లు, దాగిన ఖర్చులు వంటి కీలక అంశాలను సులభంగా వివరించనున్నారు. హైడ్రా కూల్చివేతల తర్వాత హైదరాబాద్ గృహ కొనుగోలుదారుల్లో ఒకే ప్రశ్న "మా ఇల్లు సురక్షితమేనా?, బ్యాంక్ లోన్ ఇచ్చిందంటే ఆస్తి చట్టబద్ధమేనా? వెరిఫికేషన్ లేకుండా ఆస్తి కొనడం జూదమేనా? ఈ ప్రశ్నలకు హెచ్ఆర్‌సీఎస్ ఇండియా నిపుణులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వనున్నారు . మీరు వెబినారు కొరకు వెచ్చించే ఒక గంట జీవితకాల పొదుపును కాపాడే అవకాశం కాగలదు. ఈ వెబినార్ పూర్తిగా ఉచితం, https://forms.gle/TLPvxkbKmAsSyMmS7అయితే ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాల్సి ఉంటుందని, నేడు డిసెంబర్ 20, శనివారం సాయంత్రం 7:00 గంటలకు సంప్రదించవచ్చని, మరిన్ని వివరాలకు 9704004000 సంప్రదించవచ్చని తెలిపారు.

# వితంతవులకు ఎన్ బీ ఎఫ్ సీ స్కీమ్ ద్వారా రూ 20 వేల ఆర్థిక సాయం అందించాలి

### కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వితంతవులకు ఎన్ బీఎఫ్ సీ స్కీమ్ ద్వారా రూ 20 వేల ఆర్థిక సాయం అందజేయాలని వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు కోరారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు, మల్కాజిగిరి మండల తహశీల్దార్ ను కలిసి అప్లికేషన్లు అందజేశా రు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లా డుతూ వినాయక్ నగర్ డివిజన్ వాజ్ పేయి నగర్ కు చెందిన పలువురు వితంత వులకు ప్రభుత్వం ప్రకటించిన 'నేషనల్ బెనిఫిట్స్ ఫ్యామిలీ స్కీమ్(ఎన్ బీఎఫ్ సీ)' కింద 20,000/- రూపాయల ఆర్థిక సాయం అంద జేయాలని ఆయన కోరారు. బాధితులకు సాధ్యమైనంత త్వరగా ఈ ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని తాను కోరగా, మల్కాజిగిరి ఎమ్మార్వో సానుకూలం గా స్పందించారని పిట్టల నాగరాజు తెలిపా రు. ఈ కార్య



క్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు,ధరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్టెలాంటిస్ ఇండియా, ముస్కాన్ ఫౌండేషన్ హైదరాబాద్‌లో 'సేఫ్ జర్నీ' రోడ్ సేఫ్టీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రతి సంవత్సరం 1,60,000కు పైగా రోడ్డు ప్రమాద మరణాలు నమోదవుతున్నాయి. తెలంగాణలో 2023లో 7,660 మంది, 2024లో 7,281 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కుటుంబాలు, యువతలో మరింత సురక్షిత రోడ్డు ప్రవర్తనకు దోహదపడే సాంస్కృతిక మార్పును తీసుకురావడమే ఈ ప్రచారం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్, 18 డిసెంబర్ 2025: స్టెలాంటిస్ ఇండియా, రోడ్ సేఫ్టీ కోసం ముస్కాన్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యంగా హైదరాబాద్‌లో 'సేఫ్ జర్నీ' ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ఈ వారం ప్రారంభమై హైదరాబాద్‌లోని ఆరు ప్రభుత్వ కళాశాలల్లో అమలు చేయబడుతోంది. వీటిలో నయాపుల్, బేగంపేట, నాంపల్లి, విద్యానగర్, ఖైరతాబాద్ మరియు గోల్కొండలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఈ కార్యక్రమం యొక్క ముఖ్యమైన బలవంతం దాని మద్దతుగా ఉన్న దృఢమైన సంస్థాగత పునాది. తెలంగాణ ప్రభుత్వంలోని కళాశాల విద్య కమిషనరేట్ మద్దతుతో, హైదరాబాద్‌లోని %చీ+ూం% సోర్సెస్ మరియు టాప్‌డ్రైవర్ గైడెన్స్‌తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. భారతదేశంలో సురక్షిత మరియు సుస్థిర రవాణా సంస్కృతిని నిర్మించాలన్న మా దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది," అని షైలేష్ హాజేలా, సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్, స్టెలాంటిస్ ఇండియా అన్నారు. నేహా ఖుల్లార్, డైరెక్టర్ %-% ప్రాజెక్ట్స్, ముస్కాన్ ఫౌండేషన్ ఫర్ రోడ్ సేఫ్టీ, ఇలా అన్నారు: "ఈ ప్రచారం జ్ఞానాన్ని నాయకత్వంలోకి మార్చుతోంది. విద్యార్థులను వ్యవస్థబద్ధమైన శిక్షణ మరియు రోడ్ సేఫ్టీ క్లబ్‌ల ద్వారా సృజనాత్మకంగా శక్తివంతం చేయడం ద్వారా, వారు తమ క్యాంపస్ మరియు సమాజాల్లో రోల్ మోడల్స్‌గా మారడానికి అవకాశం కల్పిస్తున్నాము. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమ ప్రారంభం విద్యా ఆధారిత సహకారం మన రోడ్లపై సార్థక మార్పును ఎలా సాధించగలదో చూపిస్తోంది. ఈ నేపథ్యంలో, 'సేఫ్ జర్నీ' ప్రచారం స్టెలాంటిస్ ఇండియా కేవలం వాహన నైపుణ్యంపై మాత్రమే కాదు, సమాజం మేల్కొలిపే పనుల్లో కూడా నిబద్ధత చూపుతున్నదని నిరూపిస్తుందిబీ ఇది భారతదేశంలోని కొన్ని ప్రమాదపరమైన నగరాల్లో విజయవంతంగా ప్రారంభమైనందున స్పష్టంగా వ్యక్తమవుతుంది.

## శ్రీ కనకదుర్గ దేవస్థానానికి శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం నూతన క్యాలెండర్ అందజేసిన బ్రహ్మ శ్రీ చెల్లా శ్రీనివాసశర్మ చెల్లా శ్రీనివాస శర్మను సత్కరించిన దేవాలయ కమిటి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ లోని శ్రీ కనకదుర్గా దేవాలయాన్ని విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్తానం ఆస్థాన సిద్దాంతి బ్రహ్మ శ్రీ చెల్లా శ్రీనివాస శర్మ (ఇంద్రకీలాద్రి ) విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయా శాఖ వారు సందర్శించి ఆలయ కమిటి ప్రతినిధులకు దుర్గా మల్లేశ్వర దేవస్థానం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు చెల్లా శ్రీనివాస శర్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి కొండ వీరేశలింగం, గౌరవ అధ్యక్షులు బూడిద యుగందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్, గౌరవ సలహాదారులు లక్కరాజు ప్రశాంత్‌కుమార్, సహాయ కార్యదర్శి మురగడం రామ్మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు కందికొండ కిరణ్‌కుమార్, గుండం శ్రీ రామచంద్రమూర్తి, ముచికుంద మహర్షి ఆశ్రమం చైర్మన్ తోట మోహన్‌రావు పిడుగురాళ్ల వారు పాల్గొన్నారు.



# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### లేబర్ కార్డు అందజేయడానికి కృషి చేస్తున్నాను
### - ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్




రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ వారు ముద్రించిన 2026 క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు వల్లాల నవీన్ యాదవ్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేగా విజయం సాధించి మొదటి సారి తమ కార్యాలయానికి వచ్చిన నవీన్ యాదవ్‌ను సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ నగరం, బస్తీలు అలాగే కాలనీల అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో ఉంటుంది. ముఖ్యంగా సెంట్రింగ్ పనులు చేస్తున్న క్రమంలో తమ లేబర్స్‌కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముందని కంట్రాక్టర్లకు సూచించారు. సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి కష్టాలు ఎదురైనప్పుడు లేబర్స్‌కు అండగా ఉంటు వారికి ఆత్మస్థైర్యం కల్పించడం అభినందనీయం. ఇందుకు నా వంతు సహకారంగా లేబర్ కార్డు అందజేయడంతో పాటు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకవస్తే వాటి పరిష్కారంలో ఎల్లప్పుడు మీకు అండగా ఉంటానని కార్మికులు, అసోసియేషన్ కమిటీ సభ్యులకు నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు. హెచ్ఎఫ్‌నగర్‌లోని సెంట్రింగ్ కంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష్యులు మహ్మద్ అహ్మద్, కమిటీ సభ్యులు విట్టల్, ముజీబ్, ఎస్.యాదగిరి, ఫారుఖ్, రహీం, రాజు గౌడ్, రమేష్ నాయక్, తుకారాం, బీమయ్య, కాంగ్రేస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ పెట్టకపోవడం దుర్మార్గం
### తెలంగాణ లఘు చలన చిత్ర సాంస్కృతిక సమితి అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో ప్రారంభమైన హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లో తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ పెట్టకపోవడం దుర్మార్గం అని తెలంగాణ లఘు చలన చిత్ర సాంస్కృతిక సమితి అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్ మండిపడ్డారు. బషీర్ బాగ్, సమితి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో గొల్లపల్లి దయానంద్ మాట్లాడుతూ సొమ్ముఒకరిది ...సోకు ఒకరిది అన్నట్టు తెలంగాణ ప్రభుత్వ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ కోసం 30 లక్షలు కేటాయించిందని అన్నారు. జ్యూరీ కమిటీలో ఒక్కరు కూడా తెలంగాణ వారు లేరని, తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ కూడా ప్రదర్శన కోసం ఎంపిక చేయలేదని వాపోయారు. లక్షలు ఖర్చుపెట్టి సందేశాత్మక, విలువలతోకూడిన అనేక షార్ట్ ఫిలిమ్స్ తెలంగాణ కళాకారులూ తీసారని, వాటిని పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరం అని అన్నారు. కొన్ని పారా మీటర్స్ ఉంటాయని తెలంగాణ షార్ట్ ఫిలిమ్స్ ఎంపిక చేయకపోవడం తెలంగాణ అస్థిత్వాన్నే దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ కళాకారులపై వివక్ష చూపితే సహించేదిలేదని, తెలంగాణ వారికీ జ్యూరీ కమిటీలో స్తానం కల్పించి, తెలంగాణ కు చెందిన షార్ట్ ఫిలిమ్స్ ప్రదర్శనకు అవకాశం కల్పించాలని గొల్లపల్లి దయానంద్ డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సమితి నేతలు గజ్జల రమేష్, లెనిన్ బాబు, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శారదానగర్ కాలనీ పార్క్‌లో కళాభారతి వారిచే ఆదివారం సాయంత్రం సంగీత విభావరి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పద్మ శ్రీ ఘంటసాల వెంకటేశ్వర్‌రావు 103వ జయంతి సందర్భంగా కళాభారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21 వ తేదీ ఆదివారం సాయంత్రం శారదానగర్ కాలనీ రోడ్ నెంబర్ 27పార్క్‌లో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటి కన్వీనర్ కొప్పోలు జగన్నాథరావు, సెక్రటరీ తంగిరాల అరుణ్‌కుమార్, కో ఆర్డినేటర్ డా. వై. శివరామప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఔత్సాహికులైన గాయనీ, గాయకులు, సంగీత అభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై చైతన్యం కల్పించడమే భాగ్యరధి డిగ్రీ కళాశాల లక్ష్యం

## చైర్మన్ నేవాలి వెంకట్ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యతో పాటు ఆరోగ్యంపై చైతన్యం కల్పించడమే భాగ్యరధి డిగ్రీ కళాశాల లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని భాగ్యరధి డిగ్రీ కళాశాల చైర్మన్ నేవాలి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం భాగ్యరధి డిగ్రీ కళాశాల, సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పోషణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రత్యేక ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి, పోషకాహారం ప్రాముఖ్యతతో పాటు షుగర్, రక్తపోటు, స్థూలకాయం, రక్తహీనత వంటి జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆకుల సతీష్, భాగ్యరధి డిగ్రీ కళాశాల చైర్మన్ నేవాలి వెంకట్ రెడ్డి, డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్, ప్రిన్సిపల్ కె. నవీన్ రాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పోషణపై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆరోగ్య సందేశం అందించడం అభినందనీయమన్నారు. న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ద్వారా పోషకాహారం ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేశారని, పోషణ అనేది కేవలం ఆహారం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాదిగా ఉంటుందని అన్నారు. చిన్న వయస్సు నుంచే సరైన ఆహార అలవాట్లు అలవరుచుకుంటే అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోషణపై శాస్త్రీయ అవగాహనను ప్రజలకు వివరించగలిగారని అన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఈ పోషణ దినోత్సవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పై చైతన్యం కల్పించారని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలియజేశారు.

# ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రేపు నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకలు ఘనంగా, క్రమబద్ధంగా జరిగేలా వేదిక ఏర్పాట్లు, అలంకరణలు, విద్యుత్ దీపాల అమరికతో పాటు భద్రతా చర్యలను అధికారులు సమగ్రంగా చేపట్టారు. పండుగ శోభ ఉట్టిపడేలా స్టేడియం అంతటా ప్రత్యేకంగా అలంకరణలు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, వారి సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పార్కింగ్ వంటి అంశాలపై ముందుగానే చర్యలు తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి శుక్రవారం ఎల్బీ స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రేపు జరగబోయే కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు అందించాలని ఆయన క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్‌తో పాటు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కాలేరు సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకలను ప్రజలందరికీ ఆహ్లాదకరంగా, స్మరణీయంగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు 2025కు ఎంపిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ప్రొఫెసర్ ఏ. ప్యాట్రిక్ రతన్ టాటా ను ఎక్సలెన్సీ అవార్డు 2025 కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 న బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ ఆడిటోరియంలో రతన్ టాటా 88వ జయంతిని పురస్కరించుకొని జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ ఏ. ప్యాట్రిక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారి ( పి ఆర్ ఓ )గా విధులు నిర్వహిస్తున్నారు. ఎం కామ్, ఎంబీఏ, పిహెచ్డి తో పాటు కామర్స్ మేనేజ్మెంట్లో నెట్ అర్హతలు పొందిన ఆయనకు 27 సంవత్సరాలకు పైగా బోధన పరిశోధన మరియు కార్పొరేట్ శిక్షణ అనుభవం ఉన్నట్లు తెలిపారు. ఇస్రో, ఇండియన్ రైల్వేస్ సహా పలు జాతీయస్థాయి సంస్థలకు శిక్షణ అందించిన ఈయన అనేక పుస్తకాలు రచించడంతోపాటు పీహెచ్డీ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఈ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బలకిస్టా రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని వీరితోపాటు ప్రత్యేక అతిథులుగా తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ రాధా రాణి మరియు చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ కోటి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ ప్యాట్రిక్ కు శాలువా, పూలమాల ,జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానిస్తున్నట్టు డాక్టర్ రాజనారాయణ తెలిపారు.

# మూడు నెలల క్రితం పార్సిగుట్ట వినోభానగర్ నాళాలలో కొట్టుకు పోయిన దినేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల ముషీరాబాద్ వినోభానగర్‌లో వర్షం పడి వరద ఫ్లో తక్కువైతున్నందున తన వాహనం తీయబోయి గోడకూలి నాలాలోకొట్టుకుపోయిన దినేష్ (సన్నీ) ఆచూకీ ఇంకా లభించలేదు. నెలలు గడుస్తున్నా అధికారులు దినేష్ ఆచూకీ తెలుసుకోవడంలో విఫలమయ్యారు అని దినేష్ కుటుంబం కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేని పరిస్థితిలో వారి జీవన ఆధారం కొరకు దినేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఆయన అప్పటికి వారి కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని, దినేష్ లేని లోటు ఆ కుటుంబానికి తీరలేనిదని.. ప్రభుత్వం తక్షణమే స్పందించి దినేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు ఒక డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎడ్ల రుద్ర మాదిగ, బాబు మాదిగ, గండి కృష్ణ, తుమ్మల శివప్రసాద్, డప్పు మహేష్, రాజారపు ప్రభాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ!!:




నారాయణా ఒలంపియాడ్ స్కూల్ ( డీ డీ కాలనీ) విద్యార్థులు ఆర్‌ఓఎం ఎగ్జామ్ లో 2 ర్యాంకులు సాధించారు. 61 ర్యాంక్తోపాటు 86 ర్యాంక్ లను సాధించారు. పలువురు విద్యార్థులు అప్రిసియేషన్ సెరిఫికెట్స్ అందుకున్నారు. సవిత ( ప్రిన్సిపాల్)/ ప్రసన్న( ఏ డి) /ఆజాద్ ( కో ఆర్డినేటర్)/ మనోహర్ రెడ్డి( ఆర్ అండ్ డి) బాలలను అభినందించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఉద్యోగుల అంకితభావమే విజయానికి కారణం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యోగుల అంకితభావం తోనే మహేష్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు ఎన్నికల్లో వ్యవస్థాపక ప్యానెల్ టీమ్ భారీ మెజారిటీతో విజయం సాధించిందని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ అన్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సభలో రాజస్థానీ సమాజానికి చెందిన 36 కులాలు పాల్గొని నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు ఘనస్వాగతం పలికాయి. రమేష్ కుమార్ బంగ్ , ఇతర డైరెక్టర్లను బ్యాండ్ మేళాలు, బాణసంచా వెలుగుల మధ్య అట్టహాసంగా ఆహ్వానించారు. రాజస్థానీ సమాజంలోని 36 కులాలు టీమ్‌ను సన్మానించాయి. ప్యానెల్ కన్వీనర్ రమేష్ కుమార్ బంగ్ మాట్లాడుతూ ఈ విజయం ఓటర్లు, మాజీ డైరెక్టర్లు, వాటాదారులు, రాజస్థానీ సమాజం మొత్తం తమపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. గత 15 ఏళ్లలో బ్యాంక్ వ్యాపారం 9 రెట్లు పెరిగి రూ . 4,450 కోట్లకు చేరుకుందని ఆయన తెలిపారు. వ్యవస్థాపకుల నిస్వార్థ సేవ, ఉద్యోగుల అంకితభావం వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రాఠీ, అమితాబ్ లడ్డా, మురళీ మనోహర్ పలోడ్, గోవింద్ నారాయణ్ రాఠీ, వినోద్ కుమార్ బంగ్ వంటి ప్రముఖులతో పాటు అనేక సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అగర్వాల్ సమాజ్, జైన్ సమాజ్, గుర్జర్ సమాజ్, నిజామాబాద్, పెద్దపల్లి, విజయవాడ నుండి వచ్చిన వివిధ బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. కార్యక్రమ నిర్వహణను కన్హయ్య లాల్ రాఠీ చేపట్టారు.

### కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవలు మరువలేనివి : కసాని వీరేష్ ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ నగరానికి ఎంతో సేవలు అందించారని జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేబీఎస్‌లోని ఆయన విగ్రహానికి కసాని వీరేష్ ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు.

## ఫిల్మ్‌నగర్‌లో పెట్టి కేసులో ముగ్గురుకి 7 రోజుల జైలు శిక్ష

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ%-%పెట్టి కేసులో ముగ్గురు నిందితులకు7 రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. పదో ప్రత్యేక న్యాయమూర్తి ధర్మాసనం, నాంపల్లి మనోరంజన్ సముదాయంలో కోర్టు లో బుధవారం తీర్పును వెలువరించింది. ఈ కేసులో గడుసు ధనరాజ్, కే మల్లేశ్, ఎన్ అజయ్ కుమార్ లను దోషులుగా నిర్ధారించిన న్యాయస్థానం, వారిని ఏడు రోజుల జైలు శిక్ష ను విధించడం తో వారిని చంచల్ గూడా జైలు కి తరలించారు. సిటీ పోలీస్ యాక్ట్ లోని 70బి, 61ఏ, 61బి, సెక్షన్ల కింద కేసు నమోదు కాగా, విచారణ అనంతరం న్యాయమూర్తి మంద మురళి తీర్పు వెల్లడించారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన బసవతారకం

● 2.8 లక్షల మందితో క్యాన్సర్ నివారణ ప్రతిజ్ఞ

● తెలంగాణ వ్యాప్తంగా 850 విద్యాసంస్థల భాగస్వామ్యం - వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: క్యాన్సర్ నివారణ, అవగాహన దిశగా తెలంగాణాలో ఒక అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ %ಡ% నాలెడ్జ్ సంయుక్తంగా నిర్వహించిన భారీ అవగాహన కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) లో చోటు సంపాదించుకుంది. రికార్డు స్థాయిలో ప్రతిజ్ఞ: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 850 విద్యాసంస్థల నుండి సుమారు 2.8 లక్షల మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా క్యాన్సర్ నివారణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ముఖ్య ఉద్దేశ్యం: యువతలో క్యాన్సర్ పట్ల స్పృహ పెంచడం, వ్యాధి రాకుండా నివారణ చర్యలు తీసుకోవడం మరియు సమాజాన్ని చైతన్యపరచడం. ధృవీకరణ: ఈ భారీ కార్యక్రమాన్ని పరిశీలించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డా. ఉల్లాజి ఎలియజార్, రికార్డు పత్రాన్ని హాస్పిటల్ మరియు టాస్క్ ప్రతినిధులకు అందజేశారు. టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ "యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమని, ఈ ప్రతిజ్ఞ ద్వారా లక్షలాది కుటుంబాలకు క్యాన్సర్ సందేశం చేరుతుందని" పేర్కొన్నారు. క్యాన్సర్ హాస్పిటల్ సీఈఓ డా. కె కృష్ణయ్య మాట్లాడుతూ "వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, అది రాకుండా చూసుకోవడమే ఉత్తమం. గత 25 ఏళ్లుగా బసవతారకం హాస్పిటల్ ఇదే లక్ష్యంతో పనిచేస్తోంది" అని వివరించారు. ట్రస్ట్ సభ్యులు జె.ఎస్.ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ నివారణ చర్యలపై ప్రజలు నిర్లక్ష్యం వహించకూడదని, అప్పుడే ఈ మహమ్మారిని జయించగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తాము అవగాహన పొందడమే కాకుండా, క్యాన్సర్ లేని సమాజ నిర్మాణం కోసం కీలక పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంకాలజిస్టు డా. నిషా హరిహరన్, టాస్క్ హాస్పిటల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడుపు సమస్యలు నిర్లక్ష్యం చేయొద్దు : ఐబిఎస్ లక్షణాలపై నిపుణుల సూచనలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ అనేది పెద్ద పేగును ప్రభావితం చేసే దీర్ఘకాలిక జీర్ణాశయ సమస్యగా వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది పేగులకు శాశ్వత నష్టం కలిగించకపోయినా, తరచూ కడుపునొప్పి, మల విసర్జనలో మార్పులు వంటి సమస్యల వల్ల వ్యక్తుల రోజువారీ జీవన నాణ్యత పై గణనీయమైన ప్రభావం చూపుతుందని డా. సబ్బు సూర్య ప్రకాష్, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ చందానగర్ మెడికవర్ హాస్పిటల్ తెలిపారు. ఐ బిఎస్ రావడానికి ఖచ్చితమైన కారణం ఇంకా పూర్తిగా నిర్ధారించబడలేదని ఆయన చెప్పారు. అయితే పేగుల కదలికలు అసమతుల్యంగా ఉండడం, పేగుల నరాలు ఎక్కువ సున్నితంగా మారడం, మానసిక ఒత్తిడి, ఆందోళన, భావోద్వేగ సమస్యలు ప్రధాన కారణాలుగా ఉంటాయని వివరించారు. కాఫీన్ అధికంగా తీసుకోవడం, కారమైన ఆహారం, పాల పదార్థాలు, కృత్రిమ స్వీట్‌నర్లు వంటి కొన్ని ఆహారాలు లక్షణాలను మరింత పెంచుతాయని పేర్కొన్నారు. కొంతమందిలో తీవ్రమైన కడుపు ఇన్ఫెక్షన్లు లేదా పేగుల్లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యతలో మార్పులు కూడా ఈ సమస్యకు దారితీస్తాయని తెలిపారు. ఈ లక్షణాలు వ్యక్తి వ్యక్తికి భిన్నంగా ఉంటాయని డా. సూర్య ప్రకాష్ చెప్పారు. సాధారణంగా కడుపునొప్పి లేదా మంట, ఉబ్బరం, అధిక గ్యాస్, విరేచనాలు, మలబద్ధకం లేదా ఇవి రెండూ మారిమారి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మానసిక ఒత్తిడి ఉన్న సమయంలో లేదా సమస్య కలిగించే ఆహారం తీసుకున్నప్పుడు ఈ లక్షణాలు మరింత ఎక్కువవుతాయని వివరించారు. మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని, ముఖ్యంగా యువత, ఆందోళన లేదా డిప్రెషన్ ఉన్నవారు, కుటుంబంలో జీర్ణాశయ సమస్యల చరిత్ర ఉన్నవారు అధిక ప్రమాదంలో ఉంటారని తెలిపారు. ఈ చికిత్స లక్షణాలను నియంత్రించి జీవన నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యమని డా. సబ్బు సూర్య ప్రకాష్ స్పష్టం చేశారు. ఆహారంలో మార్పులు అత్యంత కీలకమని, మలబద్ధకం ఎక్కువగా ఉన్నవారికి ఫైబర్ ఆహారం ఉపయోగకరమని చెప్పారు. గ్యాస్, ఉబ్బరం కలిగించే అధిక ఎఫ్‌ఓడిఎంఎపి ఆహారాలను తగ్గించడం, ప్రోబయోటిక్స్ వాడకం ద్వారా పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. అవసరాన్ని బట్టి యాంటీ-స్పాస్మోడిక్ మందులు, విరేచనాలు లేదా మలబద్ధకం నియంత్రించే మందులు ఇస్తామని చెప్పారు. సరైన సమయంలో వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకుంటే ఐబిఎస్ ఉన్న చాలామంది సాధారణ, నియంత్రిత జీవితం గడపగలరని డా. సబ్బు సూర్య ప్రకాష్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత - కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలో జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సుమారు 28 కాలనీల్లో పారిశుధ్య సిబ్బంది, సూపర్‌వైజర్లతో కలిసి బైక్‌పై కాలనీ నుంచి కాలనీకి తిరుగుతూ, చెత్త కుప్పలు ఉన్న ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. పరిశీలన అనంతరం, అక్కడక్కడా పేరుకుపోయిన చెత్త కుప్పలను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రం చేయించడం జరిగింది. ఈ పారిశుధ్య డ్రైవ్ సందర్భంగా అనేక ప్రాంతాల్లోని వీధులు, గల్లీలు, రహదారుల పక్కన ఉన్న చెత్తను పూర్తిగా శుభ్రం చేయించి, ప్రజలు ఆరోగ్యంగా జీవించేలా పరిశుభ్రమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ, చెత్త కుప్పలను తొలగిస్తున్నందుకు స్థానిక కాలనీ వాసులు కార్పొరేటర్ జిహెచ్‌ఎంసి పారిశుధ్య సిబ్బందికి హృదయపూర్వక జిహెచ్‌ఎంసికృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ధర్పల్లి మాట్లాడుతూ దయచేసి రోడ్లపై, గల్లీలలో చెత్త వేయవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత గా వ్యవహరించాలని సూచించారు. స్వచ్ఛమైన కాలనీ మన ఆరోగ్యానికి, మన భవిష్యత్తుకు అత్యంత అవసరం అని తెలియజేశారు. శుభ్రమైన లింగోజిగూడ %-% ఆరోగ్యమైన ప్రజలు అనే లక్ష్యంతో ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

## ఆర్యవైశ్య సంఘం దుద్బోలి ఆధ్వర్యంలో,,,, అమావాస్య అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం



చార్మినార్, మేజర్ న్యూస్: ఆర్యవైశ్య సంఘం దుద్బోలి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పురానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్, అడ్వకేట్ మా శెట్టి వీరేశం ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దోరెటి ఆనంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గుస సంతోష్, కోశాధికారి జవాజి గారి సీతారాం, కాశీనాథ్, రవీందర్, బాలేష్, సిద్దయ్య, రమేష్, సుధాకర్, మహిళా మండలి సభ్యులు పద్మజ, రాధిక, సునీత తోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు

## రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీఎస్ హెచ్‌ఎస్ లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయ న కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల యొక్క లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో వాటి పాత్ర యొక్క సమగ్ర అధ్యయనం ద్వారా అభివృద్ధి చేసిన వాటిని ప్రదర్శించారు. పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థులు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వం నుంచి వర్తమాన కాలం వరకు కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించడమే గాక, భారతీయ, పాశ్చాత్య కళా ధోరణులను కలిగి ఉంది. ఇవన్నీ రంగుల వినియోగంపై విస్తృత చారిత్రక, సమకాలీన దృక్పథాన్ని విద్యార్థులకు అందించాయి. లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాడే మార్గదర్శనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. జీఎస్ హెచ్‌ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకత, కళాకృతులలో ప్రదర్శించిన విద్యాపరమైన నైపుణ్యాలను అభినందించారు. రంగు ను శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అర్థం చేసుకున్నందుకు, నిర్మాణాత్మక కళా విద్య యొక్క ప్రభావానికి ఈ ప్రదర్శన నిదర్శనంగా నిలిచింది.

## నాట్య గురువులకు ఆహ్వానం!:




తెలంగాణ కళా జాగృతి ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 27న తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహిస్తున్నాసారు. నాట్య గురువులు వారి శిష్యులు ఈనెల 24 లోపు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని నిర్వాహకులు పద్మా వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు 9347171 588 నెంబర్ కు సంప్రదించాలని పద్మా వెంకటేష్ తెలిపారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

### గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీసీ విజయాలపై బీసీ కమిషన్ హర్షం

ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : తెలంగాణ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించడంపై తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామ స్థాయిలో బీసీల రాజకీయ చైతన్యం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకపోయినా, జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు 52.75 శాతం విజయం సాధించడం గమనార్హమని కమిషన్ తెలిపింది. ఇది బీసీ వర్గాల్లో పెరిగిన అవగాహనకు, ఐక్యతకు నిదర్శనమని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ అభ్యర్థులు 39.51 శాతం గెలుపొందగా, గిరిజన జిల్లాలను మినహాయిస్తే ఈ శాతం 45.25కి చేరిందని వివరించింది. మొత్తం రాష్ట్రంలో 18 జిల్లాల్లో 45 శాతం కంటే ఎక్కువగా, మరో 10 జిల్లాల్లో 50 శాతం కంటే ఎక్కువగా బీసీ సర్పంచులే ఎన్నికవడం ఆనందదాయకమని కమిషన్ అభిప్రాయపడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకించే వారికి ఈ ఎన్నికల ఫలితాలు కనువిప్పు కలిగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ఇకపై కోర్టుల సాకులు చూపి జడ్పీటీసీ, ఎంపీటీసీల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతం కంటే తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కమిషన్ డిమాండ్ చేసింది. ఈ ఎన్నికల ఫలితాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో ఈ అంశాన్ని పొందుపరిచేలా ఒత్తిడి పెంచాలని సూచించింది. అలాగే క్రిష్ణమూర్తి కేసులో 50 శాతం మించరాదన్న ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ, ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనంతో పునఃపరిశీలనకు రివిజన్ పిటిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

# లష్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఎంతో చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంతాన్ని లష్కర్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో లష్కర్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని చేపట్టిన దీక్షలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ రెండు మున్సిపాలిటీ లుగా ఉండేవని, కాలక్రమేణా పెరుగుతున్న జనాభా, నగరం విస్తరించడంతో 100 డివిజన్ లతో గ్రేటర్ హైదరాబాద్ గా ఏర్పడిందని తెలిపారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో 150 డివిజన్ లుగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం %బా==% లోపల ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీ లను విలీనం చేసి 300 డివిజన్ లు చేసిందని చెప్పారు. మూడు కార్పొరేషన్ లను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నందున లష్కర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంత ప్రజల డిమాండ్ న్యాయమైనదని, ఆ కోరిక ను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ ప్రాంతం కు గతంలో లష్కర్ అనే పేరు ఉండేదని, 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఘనంగా సంబురాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేషన్ గా ఏర్పడితే ఈ ప్రాంత ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చే నిధుల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటు కోసం చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. దీక్ష చేస్తున్న వారిని ఆయన అభినందించారు. కార్పొరేషన్ ఏర్పాటయ్యే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు అందరిని ఈ పోరాటంలో కలుపుకుపోవాలని అన్నారు. ఇప్పటికే లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ సమితి సభ్యులు అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం లష్కర్ జిల్లా, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ ల ఏర్పాటు శాస్త్రీయంగా జరగలేదని, ఆఫీసుల్లో కూర్చొని డివిజన్ లను ఏర్పాటు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. మేయర్ కే తెలవకుండా డివిజన్ లను ఏర్పాటు చేయడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బన్సీలాల్ పేట డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, నాయకులు ఎమ్ ఎన్ శ్రీనివాస్, ఎడ్ల హరిబాబు యాదవ్, నరేందర్ నాయి, ముఠా జయసింహ, ఏసూరి మహేష్, సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్, బాబురావు, శైలేందర్, హైదరాబాద్ నగర అంబులెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఘరానా చైన్ స్నాచర్లను నేరగాళ్ళను ఎట్టకేలకు పట్టుకున్న మంగళ్‌హాట్ పోలీసులు

### నిందితులనుంచి రెండు తులాల బంగారు చైన్ స్వాధీనం....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఈ ఘరానా నిందితులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లోగల పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటికాదు,ఐదుకాదు,పదికాదు ఏకంగా ఏ-1, 70 కేసుల్లో ఏ-2, 66 కేసుల్లో నేరాలకు పాల్పడుతూ, పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగు తున్న ఈ ఘరానా చైన్ స్నాచర్లను ఏట్టకేలకు మంగళ్‌హాట్ పోలీసు లచేతిలో చిక్కి ఏకంగా కటకటాలపాలయ్యారు. ఈ ఘరానా నేరగాళ్ళ అరెస్టుకు సంబంధించి,శుక్రవారం మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో నిందితుల పూర్తి వివరాలను గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. ఎస్. సుదర్శన్ ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ ,డి.ఐ.,ఎస్.ఐ.లతోకల్సి వెల్లడించారు. మల్లేపల్లి ఆఫ్జల్‌సాగర్‌కు చెందిన ఏ-1 ఉపాడి భోలేనాథ్ (42),వృత్తిరీత్యా షూ పాలీస్ చేస్తుండగా, మురాద్‌నగర్‌లోని ఛోటి మసీద్ ప్రాంతానికి చెందిన ఏ-2 మహ్మద్ ఖదీర్ (26) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. వీరిద్దరిది పక్కా క్రిమినల్ మైండ్ కావడంతో,వీరిద్దరుకల్సి ఏక్కడ పడితే అక్కడ చైన్ స్నాచింగ్‌లకు,నేరాలకు పాల్పడ్డారని,వీరిద్దరుకల్సి హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఐదు కేసులు,సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఐదు కేసులు,రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లో ఒక కేసులో నిందితులుగా ఉన్నారని ఏ.సి.పి. తెలిపారు. గతంలోకూడ ఏ-1మీ ద 58 కేసులు,ఏ-2మీద 55 కేసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరి ,దిలో ఉన్నాయని ఆయన చెప్పారు. సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ఆదేశాలమేరకు, గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్ పర్యవేక్షణలో మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్,ఎస్. ఐ.లు,క్రైమ్ సిబ్బందికల్సి ఇద్దరు ఘరానా నిందితులకు సంబంధించి, టెక్నికల్ సాక్ష్యాలను సేకరించి,ఇద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని,ఇద్దరిని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. ఎస్. సుదర్శన్ తెలిపారు. ఘరానా నిందితులను అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్,డి.ఐ. ,ఎస్.ఐ.తోపాటు పి.సి.లు లలిత్‌కుమార్,బాల్‌రాజ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇద్దరు కానిస్టేబుళ్ళకు ఏ.సి.పి. సుదర్శన్ ప్రత్యేకంగా క్యాష్ అవార్డును అందజేశారు.

## ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఆర్యవైశ్యులు అంతా విద్య, వైద్యం, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకాంక్షించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా, మహాసభ కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన వాసా శ్రీనివాసులు గుప్తా, ప్రధాన కార్యదర్శి దారం ఇంద్రసేన గుప్తా, కోశాధికారి పవన్ కుమార్ గుప్తాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆకుల ప్రభాకర్ గుప్తా, తోట బిక్షపతి గుప్తా, బీరెల్లి వేణుగోపాల్ గుప్తా, రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వారాహీ సిల్క్స్‌లో గ్రాండ్ ఫెస్టివ్ సెలెబ్రేషన్స్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ లోని వారాహి సిల్క్స్ లో గ్రాండ్ ఫెస్టివ్ సెలెబ్రేషన్స్ పేరిట నూతన కలెక్షన్స్ ను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీ నటిమణులు పాయల్ రాజపుత్, తేజస్విని మదివాడ, మిస్ ఇండియా తెలంగాణ ఊర్మిళ చౌహన్, ఫెమినా మిస్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ గోమతి రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ఫెస్టివల్ సెలబ్రేషన్స్ కలెక్షన్స్ కస్టమర్స్ కు పరిచయం చేసారు. వారు మాట్లాడుతూ ఆడవారికి చీరకట్టులోనే అందం రెట్టి ంపు అవుతుందన్నారు. వివిధ రంగుల కాంబినేషన్లో చీరలు అంటే తమకు ఎంతో ఇష్టమని తెలిపారు. వారాహి సిల్క్స్ లో ఉన్న కలెక్షన్స్ ఆడవారిని విశేషం గా ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు కొనుగోలు చేసిన కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు లక్కీ డ్రా ఉంటుందని సంస్థ యజమానులు మణిదీప్, డాక్టర్ స్పందనలు తెలిపారు. రూ. 10వేలు కొనుగోలుపై బంగారు కాయిన్, లక్కీ డ్రాలో మొదటి బహుమతి ఐ ఫోన్, రెండవ బహుమతి 50వేల రూపాయల బ్రైడల్ కూపన్ అందిస్తామన్నారు. నగరంలోని వారాహీ సిల్క్స్ అన్ని అన్ని షో రూమ్లలో ఈ ఆఫర్లు వర్తిస్తాయని తెలిపారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సంవత్సరము చివరలోని అత్యంత ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పౌష్ అమావాస్య పురస్కరించుకుని గండిపేటలోని గండి మైసమ్మ అమ్మవారిని ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయ, దీవెనలు ప్రజలందిరిపై ఉండాలని అమ్మ వారిని కోరినట్లు ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి అమ్మవారిని కోరినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# 42% బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం మౌనం

● బీసీలపై తెలంగాణ బిజెపి ద్వంద వైఖరి ● బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి, గవర్నర్ ద్వారా రాష్ట్రపతి వద్దకు చేరిన 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు గడచిన పార్లమెంట్ సమావేశాల్లోనూ, ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లోనూ అజెండాలోకి రాకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగబద్ధంగా అన్ని అర్హతలు ఉన్నా కేంద్రం మౌనం పాటించడం బీసీలపై జరుగుతున్న రాజకీయ నిర్లక్ష్యమని ఆయన అన్నారు. అన్ని అర్హతలూ ఉన్నా%ॐ% కేంద్ర ప్రభుత్వం మౌనం ఎందుకు? బీసీల వెనుకబాటుతనాన్ని స్పష్టంగా చూపించే కుల గణన సర్వే, డెడికేషన్ కమిషన్ నివేదిక, తెలంగాణ శాసనసభ ఆమోదం అన్నీ పూర్తయినా కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని డాక్టర్ వేణు కుమార్ తీవ్రంగా విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య బహిరంగ పోరాటాలు కనిపించినా, బీసీ హక్కుల విషయంలో మాత్రం "గల్లీలో కుస్తీ %-% ఢిల్లీలో స్నేహం" అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈడబ్ల్యూఎస్ కి రాజ్యాంగ సవరణ%ॐ% బీసీలకు ఎందుకు లేదు? - ద్వంద్వ వైఖరిని ప్రశ్నించిన బీసీ ఫోరం : 2019లో జనాభా గణాంకాలు లేకున్నా అగ్రకులాలకు 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేసిన కేంద్రం, నేడు అన్ని శాస్త్రీయ ఆధారాలు ఉన్న 42% బీసీ రిజర్వేషన్లపై వెనుకడుగు వేయడం సామాజిక న్యాయంపై ద్రోహం అని డా. వేణు కుమార్ అంటూ గ్రామాలలో బీసీ వాళ్ళందరూ అన్ని కులాలను కలుపుకొని మన ఆవేదన యొక్క దుఃఖాన్ని ఒక ఉద్యమ చైతన్యంగా మార్చాలని కోరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు పెట్టిన బీసీలు ఆత్మస్థైర్యంతో ముందుకు వస్తారని ఆయన ప్రకటించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ : 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును తక్షణమే పార్లమెంటులో చర్చకు తీసుకువచ్చి, తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీల హక్కుల కోసం సాగుతున్న ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, భవిష్యత్తులో రాజకీయంగా గట్టి సమాధానం తప్పదని హెచ్చరించారు.

## ఇల్లు కొనడం – కలా, జూదమా అనే అంశంపై ఉచిత ఆన్‌లైన్ వెబినార్

### ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్ నిర్ధారణ కోసం హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా ఉచిత న్యాయ సలహాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్ కేంద్రంగా పని చేస్తున్న రేర సర్టిఫైడ్ సంస్థ హెచ్‌ఆర్‌సీస్ ఇండియా ఆధ్వర్యంలో ఇల్లు కొనడం – కలా లేదా జూదమా అనే అంశంపై ఉచిత ఆన్ లైన్ వెబినార్ నిర్వహిస్తున్నట్లు తసంస్థ వ్యవస్థాపకులు హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వెబినార్ డిసెంబర్ 20 శనివారం సాయంత్రం 7 గంటలకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాలనీల వాసులు హాజరై తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. హైడ్రా కూల్చివేతల తరువాత పెరిగిన భయం – కొనుగోలు దారుల్లో గందరగోళం నెలకొందని, ఈ నేపథ్యంలో ఇటీవల చేపట్టిన కూల్చివేతలు రియల్ ఎస్టేట్ రంగంలో తీవ్ర ఆంధోళనకు దారితీశాయని, ఇల్లు, ప్లాట్ లేదా భూమి (ఫుల్ బ్యాంక్ లెవల్ ) లేదా సరస్సు భఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా అనే విషయంలో అనేక మంది ప్రజలకు స్పష్టత లేదని, దాంతో ఏ ఆస్తిని కొనాలి, ఏది నివారించాలి అనే విషయంలో కొనుగోలు దారులు అయోమయంలో ఉన్నారని ఈ పరిస్థితుల్లో ప్రజలు హైడ్రా అధికారులు, రియల్ ఎస్టేట్ నిపుణులు, ప్రభుత్వ శాఖల వద్ద స్పష్టత కోసం తిరుగుతున్నారని, ఈ అవగాహన లోటును పూడ్చేందుకు కర్ణాటక, తెలం గాణ రాష్ట్రల ప్రజలకు, ముఖ్యంగా హైదరాబాద్, బెంగుళూరు నగరాలపై దృష్టి సారిస్తూ పారదర్శకతమైన, నమ్మకమైన పూర్తిగా ఉచిత సమాచారాన్ని అందించడమే ఈ వెబినార్ లక్ష్యమని హెచ్‌ఆర్‌సీస్ ఇండియా వ్యవస్థాపకుడు, సీ.ఈ.ఓ హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఇల్లు సురక్షితమేనే బ్యాంక్ లోన్ ఇచ్చిందంటే ఆస్తి చట్టబద్ధమేనా వెరిఫికేషన్ లేకుండా ఆస్తి కొనడం జూదమేనా, ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు హెచ్‌ఆర్‌సిఎస్ ఇండియా నిపుణులు వివరిస్తారని తెలిపారు. ఈ వెబినార్‌లో పాల్గొనదలచిన వారు తమ షార్ట్‌లిస్ట్ చేసిన ఆస్తికి ఉచిత లీగల్ చెక్, ఖచ్చితమైన లోన అర్హత, మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఉచిత వెబినార్ కోసం ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలని, వివరాలకు 97040 04000 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా హర్షవర్ధన్ తెలిపారు.

## వార్తా ప్రచురణతో కదిలిన అధికారులు - అక్రమ పార్కింగ్ తొలగింపు, ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు

### సూర్య పత్రిక కథనానికి స్పందించిన ఎంఆర్ఓ -%ప్రభుత్వ భూమి పరిరక్షణలో కీలక అడుగు



హైదరాబాద్, డిసెంబర్ 18: ఇటీవల సూర్య పత్రికలో ప్రచురితమైన కథనానికి వెంటనే స్పందించిన రెవెన్యూ అధికారులు అక్రమంగా పార్కింగ్‌కు ఉపయోగిస్తున్న ప్రభుత్వ భూమిని ఖాళీ చేయించారు. సంబంధిత ప్రాంతానికి చెందిన ఎంఆర్ఓ ఆదేశాలతో అక్కడ ఉన్న అక్రమ పార్కింగ్ వాహనాలను తొలగించి, భూమి ప్రభుత్వానికి చెందిందని స్పష్టం చేసే బోర్డును ఏర్పాటు చేశారు.ప్రభుత్వ భూమిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంపై స్థానికులు ఫిర్యాదు చేయగా, మీడియా కథనంతో అధికారులు రంగంలోకి దిగారు. భవిష్యత్‌లో ఇలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.మీడియా పర్యవేక్షణతో ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం లభిస్తోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా అభివర్ణిస్తున్నారు.

## రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయదుందుంబీ మోగించాలి : మీనాక్షి నటరాజన్

### మీనాక్షి నటరాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత చంద్రశేఖర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మీనాక్షి నట రాజన్ ను శుక్రవారం నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరిం త పటిష్టవంతం చేయాలన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మాదిరిగానే, రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కూడా అత్యధిక డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు నేటి నుంచే డివి జన్ స్థాయిలో నాయకులు నిరంతరం ప్రజలలో ఉండి వారి సమస్యలు పరిష్కా రానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి విశ్వా సంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమ యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవే రుస్తుం దని ఆమె తెలిపారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీని అమలు చేసి చూపించా మన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో తెలంగాణా రాష్ట్రం అన్ని రంగాల లో ముందుకు వెళుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన శాయ శక్తులా పని చేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను చేసిన సేవలను ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు

## బ్రిస్బేన్ నుంచి న్యూయార్క్ వరకు క్లిష్టమైన ఈఎన్టీ చికిత్సల కోసం

### హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్ వైపు రోగుల చూపు


### ఆస్ట్రేలియా, అమెరికాల్లో విఫలమైన ఈఎన్టీ శస్త్రచికిత్సలు

### బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో డా. విష్ణు స్వరూప్ రెడ్డి రోగులకు విజయవంతంగా చికిత్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో కూడా చికిత్సలు ఫలించని అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలతో బాధపడుతున్న రోగులు, హైదరాబాద్‌లోని లిబంజారా హిల్స్ కేర్ హాస్పిటల్స్‌నులి ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో, కేర్ హాస్పిటల్స్‌లో ఆస్ట్రేలియా, అమెరికా నుంచి వచ్చిన ఇద్దరు అంతర్జాతీయ రోగులకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఈఎన్టీ సమస్యలకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్, విభాగాధిపతి మరియు చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఫేషియల్ ప్లాస్టిక్ సర్జన్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ అయిన డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి, ఎంఎస్ (ఈఎన్టీ), ఎఫ్ఆర్సిఎస్ (ఎడిన్‌బర్గ్), ఎఫ్ఆర్సిఎస్ (ఐర్లాండ్), డిఎల్ఓఆర్సీఎస్ (ఇంగ్లాండ్) నేతృత్వంలో నిపుణుల వైద్య బృందం విజయవంతంగా చికిత్స అందించింది. ఈ కేసులు వైద్యుల శస్త్రచికిత్స నైపుణ్యాన్ని మాత్రమే కాదు, గతంలో విఫలమైనవి అత్యంత ప్రమాదకరమైన ఈఎన్టీ సమస్యలను కూడా ఖచ్చితంగా చికిత్స చేసి, దీర్ఘకాలిక మంచి ఫలితాలు అందించగల భారతీయ వైద్య వ్యవస్థపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. స్వదేశంలో ఇప్పటికే రెండు సార్లు ముక్కు శస్త్రచికిత్సలు చేసినప్పటికీ అవి విఫలమవడంతో ఆయనకు తీవ్రమైన సాడిల్ నోస్ వైకల్యం ఏర్పడింది. దీంతో పాటు దీర్ఘకాలంగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఈ పరిస్థితిలో చికిత్స కోసం ఆయన బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌ను సంప్రదించాడు. వైద్యుల పరిశీలనలో ముక్కు లోపలి మద్దతు పూర్తిగా కోల్పోయినట్టు తేలింది. దీంతో డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి, రోగి స్వంత కణజాలాన్ని ఉపయోగించి క్లిష్టమైన పక్కటెముక మృదులాస్థి పునర్నిర్మాణ శస్త్రచికిత్స నిర్వహించారు. దీని ద్వారా ముక్కు ఆకారంతో పాటు దాని పనితీరును కూడా పూర్తిగా పునరుద్ధరించారు. రోగి పరిమిత బసను దృష్టిలో పెట్టుకుని, సంప్రదింపులు జరిగిన 48 గంటల్లోనే శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన శ్వాస తీసుకోవడంలోనూ, రూపంలోనూ గణనీయమైన మెరుగుదల కనిపించింది. ఫలితంతో పూర్తిగా సంతృప్తి చెందిన రోగి ఉపశమనంతో ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడు. ఈ కేసుల ప్రాముఖ్యతపై లిడాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డిలి మాట్లాడుతూ, "నేను పదేళ్లకు పైగా ఇంగ్లాండ్‌లో పనిచేశాను. యూకే, అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ (పారిస్), ఆస్ట్రియా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో అత్యాధునిక శస్త్రచికిత్సలపై ప్రత్యేక శిక్షణ పొందాను. అయితే, భారతదేశంలో ఎదురయ్యే క్లిష్ట కేసుల సంఖ్య, వాటిలో కనిపించే వైవిధ్యం మాత్రం నిజంగా ఎక్కడా చూడని స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి బాధతో పోరాడిన ఈ రోగులు మాపై ఉంచిన నమ్మకం, ఒక ప్రముఖ ఆసుపత్రిగా మేము మోస్తున్న బాధ్యతను మరింత పెంచుతోంది. డాక్టర్ విష్ణు స్వరూప్ రెడ్డి గారి అద్భుతమైన నాయకత్వంలో కేర్ బంజారా హిల్స్, క్లిష్టమైన ఈఎన్టి శస్త్రచికిత్సలకు ముఖ్య కేంద్రంగా ఎదుగుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా రోగులు ఇక్కడికి వస్తున్నారు. ఇదే దిశలో మా సేవలను మరింత విస్తరిస్తూ ముందుకు సాగుతాము" అని తెలిపారు.

## నిరసన!:



తెలంగాణ పబ్లికేషన్స్కు స్టాల్ నిరాకరించటాన్ని నిరసిస్తూ ఈరోజు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం ఇచ్చాము. అనంతరం బుక్ ఫెయిర్లో ప్రజాస్వామిక చర్యలను నిరసిస్తూ, తెలంగాణ పబ్లికేషన్స్కు స్టాల్ కేటా యించాలని ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేసాం. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లికేషన్స్ నిర్వాహకులు చంద్రమోహన్, సుధాకర్ లను పోలీసులు అరెస్టు చేసి దోమలగూడ పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**